31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం 14 జులై 2026 పేజీలు : 8

## ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ఒక ఆయుధం

- సర్ ఫాం నింపడంలో నిర్లక్ష్యం చేయవద్దు
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్



**చురకలు విలేకరి, రాయికల్, జూలై 13:** ఓటరు జాబితాను ప్రత్యేకంగా, సమగ్రంగా పునఃసమీక్ష చేసి సవరించే ప్రక్రియలో సర్ ఫాం నింపడంలో నిర్లక్ష్యం చేయవద్దని ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో ఒక ఆయుధం లాంటిదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘంలో రాయికల్ పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పై పట్టణ కో ఆర్డినేటర్ లు, బిఎల్ఎ లకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజేంగి నందయ్య లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ ఈ ప్రక్రియలో సాధారణంగా కొత్త ఓటర్ల పేర్లు -2లో

## గోదావరి పుష్కరాలకు
# పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్లాలి

- భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలి
- ఘాట్లు, రహదారులు, దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం
- వీఐపీ మార్గాలు, పాదచారుల ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు శాస్త్రీయంగా రూపొందించాలి
- 95 మీటర్ల ఎత్తులో కొత్త స్నాన ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్




చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 13 : రానున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని వాల్గొండ, ఎర్దండి తదితర పుష్కర ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రైవేట్ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధి సిద్ధార్థ్ పాల్గొని గోదావరి పుష్కరాలకు సంబంధించి టియర్-1, టియర్-2, టియర్-3 ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, భక్తుల సౌకర్యాలు, విజయవంతమైన నిర్వహణకు అవసరమైన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల సందర్భంగా ఒక్క భక్తుడికైనా అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో రోజుకు 10 నుంచి 15 లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. వాల్గొండ, ఎర్దండి వంటి ప్రధాన పుష్కర క్షేత్రాలకు వచ్చే భక్తుల సంఖ్యను అంచనా వేసి, అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సాధారణ భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా వీఐపీ మార్గాలను ప్రత్యేకంగా రూపొందించాలని సూచించారు. పుష్కర ఘాట్లతో పాటు సమీపంలోని దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణ పనులను చేపట్టాలని, అవసరమైన చోట్ల రహదారి విస్తరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి అత్యవసర రహదారులకు -2లో



## రీ-సర్వే, నక్ష పనులు
# బాధ్యతయుతంగా నిర్వహించాలి

**-కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 13 :** రీ -సర్వే, నక్ష పనులు బాధ్యతయు తంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. సోమ వారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్ లత ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు నక్ష, రీ - సర్వే పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఎపికైన లైసెన్స్ సర్వేయర్లు 197 మంది చేయవలసిన పనులను సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు నక్ష, రీ సర్వే కార్యక్రమాలలో పాల్గొని విధులు, గౌరవ వేతనాల గురించి వివరించారు. రీ-సర్వే మరియు నక్ష సర్వే లలో పాల్గొనని లైసెన్స్ సర్వేయర్లు జూలై 20 లోపు విధులలో హాజరు కానట్లయితే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్, సిసిఎల్ఎల ఆదేశాల మేరకు లైసెన్సులు తొలగిస్తామన్నారు. అందరూ సరైన సమయంలో ప్రభుత్వం నిర్వహిం చే ముందు ముందు నిర్వహించే కార్యక్ర మాలలో పాల్గొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి కిషన్ ప్రసాద్, లైసెన్సుడ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలకు
# తక్షణ పరిష్కారానికి చర్యలు

**-ఎస్పీ అశోక్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 13 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాటాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఎల్ నినో ప్రభావంతో కరువు ముప్పు

- కన్నెపల్లి నుంచి నీరు ఎత్తిపోయండి
- ప్రాణహిత జలాల వినియోగంపై సీఎంకు మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి లేఖ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 13:** రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడుతున్న కరువు పరిస్థితిని తట్టుకోవడానికి ప్రాణహిత నది జలాలను వెంటనే వినియోగించుకోవాలని బీఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ప్రస్తుతం మేడిగడ్డ నుంచి దిగువకు ప్రవహిస్తున్న ప్రాణహిత నది జలాలను కన్నెపల్లి పంపు హౌస్ ద్వారా ఎగువకు ఎత్తి అన్నారం బ్యారేజ్, అక్కడి నుంచి సుందిల్ల, అక్కడి నుంచి ఎల్లంపల్లి బ్యారేజ్‌కు తరలించాలని సూచించారు. అలా చేస్తే హైదరాబాద్ తాగునీటి అవసరాలు, రామగుండం ఎన్టీపీసీ, సింగరేణి, జెంకోలకు విద్యుత్ ఉత్పత్తికి నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అలాగే కరీంనగర్, మెదక్, నిజామాబాద్, వరంగల్, ఆదిలాబాద్, నల్లగొండ, సూర్యాపేట వరకు తాగు, సాగునీటి అవసరాలు తీర్చవచ్చన్నారు. రాజకీయాలు పక్కనపెట్టి నిర్ణయం తీసుకోవాలని,వృధాగా దిగువకు పోతున్న ప్రాణహిత నీటి ప్రవాహాలను వినియోగించుకునేందుకు రిటైర్డ్ ఇంజనీర్లు సైతం సూచనలు చేస్తున్నారని చెప్పారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్య మంత్రి పాజిటివ్ దృక్పథంతో ఆలోచించాలని, బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు పేర్లు తీసి విమర్శ నాత్మకంగా మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనా విధానం భిన్నంగా ఉంటే హిట్లర్ స్టైల్లో జైల్లో పెట్టించాలని చెప్పడం దురదృష్టకరమని విమర్శించారు. కన్నెపల్లి నుంచి ఎత్తిపోతే అవకాశం ఉందని, ఎల్ నినో ప్రభా వంతో ఏర్పడుతున్న కరువును ఎదుర్కొనేందుకు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని కోరారు. మేడిగడ్డ సపోర్ట్ లేకుండా కూడా కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని -2లో

## జేపీసీనేత ఈశ్వర్ రెడ్డికి పలువురి పరామర్శ



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 13 :** గుండెకు సంబంధించి బైపాస్ సర్జరీ జరిగిన తర్వాత హైదరాబాద్లో విశ్రాంతి తీసుకుంటున్న డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డి.టి.ఎఫ్.) రాష్ట్ర నాయకుడు, సామాజిక ఉద్యమకారుడు పల్కల ఈశ్వర్ రెడ్డిని స్థానిక సామాజిక ఉద్యమకారులు కలిసి పరామర్శించారు. ఈశ్వర్ రెడ్డి తో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయనను పరామర్శించిన వారిలో భీమోజు సదానందం,పొడిశెట్టి వెంకటరాజం, కొత్తూరు సామ్యేలు జర్నలిస్ట్ ఆవునూరి సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ అమరవీరుడి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

**-మనవడు వేదాంత్ రాఘవ కిష్టయ్యను ఆశీర్వదించి,కూతురు డాక్టర్ ప్రియాంక మెడిసిన్ పీజీ విద్య కోసం కేసీఆర్ ఇచ్చిన చెక్కు అందజేత**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జులై 13 :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు (కేటీఆర్) కరీంనగర్లో తెలంగాణ ఉద్యమ అమరవీరుడు, దివంగత కానిస్టేబుల్ కిష్టయ్య నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అమరవీరుడు కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, డా సంజయ్ , స్థానిక ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిష్టయ్య సతీమణి శ్రీమతి పద్మావతి , కుమారుడు రాహుల్ , కోడలు వర్ష , కుమార్తె డాక్టర్ ప్రియాంకలతో కేటీఆర్ ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఇటీవల జన్మించిన కిష్టయ్య మనవడు బేబీ వేదాంత్ రాఘవ కిష్టయ్య ను కేటీఆర్ ఆశీర్వదించారు. చిన్నారికి వస్త్రాలు, కానుకలు అందజేయడంతో పాటు, కిష్టయ్య పేరులోని 'ఖ' అక్షరంతో రూపొందించిన ప్రత్యేక లాకెట్ను బహూకరించారు. దీంతో పాటు కేసీఆర్ కిట్ అందించారు.అలాగే, కిష్టయ్య కుమార్తె డాక్టర్ ప్రియాంక మెడిసిన్ పీజీ విద్యాభ్యాసం కోసం బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా ఫీజుల చెక్కును కేటీఆర్ అందజేశారు.కుటుంబ సభ్యులతో కొంతసేపు ఆత్మీయంగా గడిపిన కేటీఆర్, అమరవీరుడు కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తమ ఇంటికి వచ్చి పరామర్శించి, మనవడిని ఆశీర్వదించి, కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు కుమార్తె విద్యకు ఆర్థిక సాయం అందించిన కేటీఆర్కు కిష్టయ్య కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్ చూపిన ఆప్యాయత, ఆదరణ కుటుంబ సభ్యులను భావోద్వేగానికి గురిచేసింది.

## ఎల్ నినో ప్రభావంతో కరువు ముప్పు

**మొదటి పేజీ తరువాయి...**ఎత్తిపోసే అవకాశం ఉందని చెప్పారు. ప్రాణహిత నీటి ప్రవాహం తగ్గినప్పుడు కన్నెపల్లి దిగువన రింగ్ బండ్ నిర్మించి, దిగువకు పోతున్న నీటిని కన్నెపల్లి పంపు హౌస్ ద్వారా మళ్లించే అవకాశం ఉందని వివరిం చారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థ సూచనల ప్రకారం మేడిగడ్డ మరమతుల తర్వాతే నీరు నిల్వ చేయాలని చెప్పిందని, అందుకే మేడిగడ్డ సపోర్ట్ లేకుండా కన్నెపల్లి నుంచి ప్రాణహిత నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఎల్ నినో ప్రభావంతో వచ్చే కరువును ఎదుర్కొనేందుకు కన్నెపల్లి పంపు హౌస్ నుంచి మేడిగడ్డ సపోర్ట్తో నీటిని ఎత్తి, అన్నారం, సుందిల్ల ద్వారా ఎల్లంపల్లికి తరలించి రాష్ట్ర ప్రజల తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించాలని టి.జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని లేఖలో పేర్కొన్నారు.

# విద్యారంగంపై ప్రభుత్వం ఫోకస్

**-నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు**

**-మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత..**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 13 :** విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట, మారేడు గొండ , మూలసాల, గుర్రంపల్లి గ్రామాల్లో డిఎంఎఫ్ టి నిధులు రూ. 1.18 కోట్ల వ్యయం తో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, రిపేర్లు, టాయిలెట్స్, కిచెన్ షెడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గారు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ. 5.70 కోట్ల నిధులు స్కూళ్లలో మౌలిక సదుపాయాల నిర్మాణానికి మంజూరు పొందినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం అల్పాహారం అందించడం జరుగుతోందని అన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎస్ ఎస్ సీ ఫలితాల్లో గత సంవత్సరం రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా అగ్రభాగాన నిలవడం అభినందనీయమని చెప్పారు. ఇందులో పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి మండలం ముందు ఉన్నదని అన్నారు. ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, విద్యాశాఖ అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించడం వల్లనే ప్రభుత్వ బడులలో మంచి ఫలితాలు వస్తున్నాయని అభినందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలకులు పెద్దపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ స్కూల్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. తమ సొంత ప్రైవేట్ విద్యాసంస్థల అభివృద్ధిని పెంచుకునేందుకు ప్రభుత్వ స్కూల్స్ అభివృద్ధిని అడ్డుకున్నారని చెప్పారు. హనుమంతుని పేట పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 200 మందికి పెరిగిందన్నారు. ప్రభుత్వ స్కూల్స్ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో స్కూల్స్ లలో టీచర్లు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో...సర్పంచులు.. మేడగొని శ్రీనివాస్, గుర్రం దేవేంద్ర నాగరాజు, సంపత్,కనపర్తి సంపత్ రావు కాంగ్రెస్ నాయకులు కటుకురి సుధాకర్ రెడ్డి, మాదిరెడ్డి నరసింహారెడ్డి, బండారి రామ్మూర్తి,మండల సత్యనారాయణ రెడ్డి, ఆర్కుటి సంతోష్ ఆడెపు వెంకటేశం,గన్నమనేని తిరుపతిరావు, యనగందుల ప్రదీప్, ముత్యాల నరేష్, సుధాకర్ రెడ్డి, వెంకటేష్,,రాజేశం, జూపాక శ్వేత, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ఒక ఆయుధం

**మొదటి పేజీ తరువాయి...**
చేర్చడం,మరణించిన లేదా అర్హత కోల్పోయిన వారి పేర్లు తొలగించడం,చిరునామా లేదా ఇతర వివరాలను సరి చేస్తారని అన్నారు. ప్రతి వార్డు గ్రామాల్లో ఇన్చార్జిల్గా నియమించిన బిఎల్ఏలు బిఎల్ ఓ ల సహకారంతో ఓటు హక్కు కోల్పోకుండా సర్ పాం ను నింపి ఆన్లైన్ చేయించాలన్నారు.వార్డులో గ్రామాల్లో ఇంటింటికి గణన పత్రాలు పంపిణీ చేసిన కుటుంబాలు,ఇంకా గణన ఫారం అందుకొని కుటుంబాల సంఖ్య,పెండింగ్లో ఉన్న కుటుంబాల వివరాలు తెలుసుకొని నమోదుకు చొరవ చూపాలన్నారు.అర్హులైన ప్రతి కుటుంబం సర్వేలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని వివరించారు.ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు,ప్రజల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం పార్టీ దృష్టికి తీసుకువస్తే పార్టీ బి.ఎల్.ఏ ఫీల్డ్ సిబ్బంది పనితీరు సమీక్ష చేయాలని తెలిపారు. 2002 లో రాయికల్ గత నియోజకవర్గం బుగ్గారం కావున ఆలోచించి నింపాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వడ్డే లింగాపూర్,చింతలూరు,తాట్లవాయి గ్రామాలకు చెందిన కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో 160 కాటమయ్య రక్షణ కిట్ల ను పంపిణీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. గీతా కార్మికుల రక్షణ కోసం కాటమయ్య కిట్లు పరికరాలు విదేశాల నుండి ప్రభుత్వం దిగుమతి చేస్తుందని గౌడన్నలు గమనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ అధ్యక్షులు రవీందర్ రావు వాసం రాజేందర్ ఆత్మ చైర్మెన్ కాటిపెళ్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి,సర్పంచ్ లు మానస సాయి కుమార్ గౌడ్,ఆకుల మల్లేశం,బనావత్ రమేష్,జ్యోతి సంతోష్, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్,ఎంపిడిఓ చిరంజీవి, నాయకుడు కోల శ్రీనివాస్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి యం ఏ ముఖిద్,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు లౌడియా సురేందర్ నాయక్ ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్, నాయకులు గన్నే రాజి రెడ్డి,పడిగెల రవిందర్ రెడ్డి,మరిపెల్లి శ్రీనివాస్,బాపురపు నరసయ్య,అల్లే పురుషోత్తం,శివ,రాజేష్,సర్పంచులు,కౌని స్లర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్లాలి

**మొదటి పేజీ తరువాయి...**
ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకునేలా పాదచారుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను శాస్త్రీయంగా రూపొందించాలని, అన్ని ప్రాంతాల్లో దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదర్మట్ బ్యారేజీ సమీపంలోని ప్రస్తుతం ఉన్న ఘాట్లు నీటమునిగే అవకాశమున్నందున 195 మీటర్ల ఎత్తులో కొత్త స్నాన ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఎస్ఆర్ఎస్పి గేట్లు ఎత్తిన సమయంలో ప్రస్తుతం ఉన్న ఆలయాలు, ఘాట్లు ముంపునకు గురయ్యే పరిస్థితి ఉన్నందున ముంపు సమస్య రాకుండా తగిన ఎత్తులో కొత్త ఘాట్లను ఇంజనీరింగ్ ప్రమాణాలతో నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. కొత్తగా నిర్మించే ఘాట్లలో భక్తుల కోసం షవర్ సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని, సదర్మట్ బ్యారేజీ నీటిమట్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఎర్లండి దేవాలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనుల కోసం రూ. 4.25 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, ఆర్ అండ్ బి, పి.ఆర్. ఇంజనీరింగ్ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ప్రైవేట్ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీకి రాజీనామా చేసిన డాక్టర్ రఘు

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై, 13 :** భారతీయ జనతా పార్టీ నాపై ఉంచిన నమ్మకానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను.పార్టీ నాకు అప్పగించిన ప్రతి బాధ్యతను ప్రతి కార్యక్రమాన్ని పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా నా శక్తిమేరకు నిర్వర్తించాను. కోరుట్ల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేశాను.ఈ ప్రయాణం లో నాతో కలిసి నడిచిన ప్రతి కార్యకర్త కు హృదయపూర్వక కృతజ్ఞతలు .నా వల్ల ఏ కార్యకర్తకైనా పార్టీ కుటుంబ సభ్యులకైనా ఏవైనా ఇబ్బందులు కలిగి ఉంటే మనస్పూర్తిగా క్షమాపణలు కోరుతున్నాను.రాజకీయంగా మన మార్గాలు వేరు కావచ్చు.కానీ కార్యకర్తల తో నా అనుబంధం ఎప్పటికీ కొన సాగుతుంది.వారికి ఎప్పుడైనా ఏ అవసరం వచ్చినా నేను అందుబాటులో ఉంటాను.నాకు ఇంతటి అవకాశం కల్పించిన కోరుట్ల నియోజకవర్గ ప్రజల



కు జీవితాంతం రుణపడి ఉంటాను. ఇటీవల జరిగిన మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ 10స్థానాల్లో విజయం సాధించడం ప్రతి కార్యకర్త కష్టానికి దక్కిన ఫలితం.ఈ విజయాన్ని ఒక్కరి విజయంగా నేను ఎప్పుడూ భావించను. నా కృషితో పాటు కార్యకర్తలు పార్టీ జెండాను మున్సిపాలిటీలో ఎగర వేయాలనే సంకల్పంతో ప్రతి కార్యకర్త అహర్నిశలు శ్రమించాడు.వారి త్యాగాన్ని అంకితభావాన్ని పార్టీ అధిష్ఠానం గుర్తించాలని కోరుకుంటున్నాను. కుటుంబంలాంటి పార్టీని వీడాల్సి రావడం నాకు కూడా ఎంతో బాధ కలిగిస్తోంది.అయితే పార్టీ జాతీయ నాయకత్వం పట్ల నాకు ఎలాంటి అసంతృప్తి లేదు. పార్లమెంట్ సెగ్మెంట్ స్థాయిలో ఎదురైన కొన్ని పరిస్థితుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది.నా రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాన్ని ముందుగా నా కార్యకర్తలతో చర్చించి,అనంతరం ప్రజలకు వెల్లడిస్తాను.నా వెంట నడిచిన ఏ కార్యకర్తకూ ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతోనే ప్రతి నిర్ణయం తీసుకుంటు న్నాను.రాజకీయాల్లో నాకు ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకపోయినా ప్రజలే నాకు అండగా నిలిచారు. ప్రజల విశ్వాసం ప్రేమ మద్దతు ఉన్నంతకాలం ఎలాంటి కుట్రలు అవరోధాలు మన ప్రయాణాన్ని ఆపలేవు.ప్రజల ఆశీర్వాదంతోనే మనం ముందుకు సాగాం. అదే ప్రజా మద్దతుతో మెట్‌పల్లి మున్సిపల్‌లో విజయాన్ని సాధించగలిగాం.నాతో కలిసి పనిచేసిన ప్రతి కార్యకర్త పట్ల నా అభిమానం బాధ్యత ఎప్పటికీ అలాగే ఉంటుంది. పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే కార్యకర్తలతో మాట్లాడటం వారి అభిప్రాయాలను వినడం వారి మనోభావాలను గౌరవించడం పార్టీ నాయకత్వం బాధ్యత. దురదృష్టవశాత్తు ఆ లోటు కనిపించడం బాధాకరం. మరోసారి నన్ను ఆదరించిన కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పార్టీ అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమ ఆదరణ ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ నాపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను.

## ఇబ్రహింపట్నంలో గుడుంబా పట్టివేత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో గుడుంబా విక్రయదారున్ని సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ రాజమౌళి పట్టుకున్నారు.మండల కేంద్ర నికీ చెందిన పసుపుల చిన్న నర్సయ్య అనే వృద్ధుడు గుడుంబా పాకెట్లను అమ్ముతుండగా పట్టుకొని అతని వద్ద నుంచి రెండు లీటర్ల గుడుంబా పాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నట్లు సిఐ రాజజమౌళి తెలిపారు.ఈకార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది భాస్కర్, రాజేశ్వర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీ.. ఒకరి మృతి

**చురకలు విలేకరి, ఎండపల్లి, జూలై 13 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామ శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని మారేడుపల్లి గ్రామ శివారులో రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో మారేడుపల్లి గ్రామానికి చెందిన దర్శనాల మల్లయ్య తలకు తీవ్ర



గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ప్రమాదంలో మరో ద్విచక్ర వాహనదారుడు కూడా గాయపడగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

# ఉచిత ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**- జాతీయ నులిపురుగుల దినోత్సవం**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (13) :** జాతీయ నులిపురుగు దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఉచిత ఆల్బెండజోల్ మాత్రలను సోమవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఆరోగ్య కేంద్ర వైద్యదికారి వనజ అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్,



తిమ్మపుర్,తిమ్మపుర్,తిమ్మపుర్ తండ, యామపుర్,ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్ధిపుర్, ములరాంపుర్, ఎర్ధండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్,ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో జరిగింది. ఈసందర్భంగా తహశీల్దార్ యామపుర్ గ్రామంలో పిల్లలకు మాత్రలు వేశారు. అన్ని పాఠశాలలు,అంగన్వాడీ కేంద్ర లలో 1సవత్సరం పిల్లలు మెదలు 19 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు,ఎఎన్ఎం,ఆశలు ,ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువు లోగా సర్ పక్రియ పూర్తి చేయాలి

**- గ్రామాలలో ఎస్ ఐ ఆర్ పనితీరు పరిశీలన**

**- ఇబ్రహింపట్నం లో 53 శాతం ఎన్యుమరేటర్ ఫాం నింపె పక్రియ**

**- ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (13) :**

నిర్ణీత గడువు లోగా సర్ పక్రియ పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల తహశీల్దార్ వరప్రసాద్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ, యామపుర్,ఫకిర్ కోండాపుర్, వేముల కుర్తి, బర్ధిపుర్, ములరాంపుర్, ఎర్ధండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం, కేశపుర్, కోజన్ కోత్తుర్ 17 గ్రామలలో 37 పోలింగ్ బుతులకు సంబదిత తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘ అదేశలమేరకు మండలం లోని 37 బిఎల్‌ఓలకు సర్ పైన తహశీల్దార్ వరప్రసాద్ పరిశీలించారు. ఓటర్లకు సంబదిత ఎన్యుమరేటర్ ఫాం లను బిఎల్ ఓలు స్వికరణ తదితరులు సమస్యలపైన అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ కార్యలయాలలో ఇప్పటికే చదువుకున్న యువకులు ఎన్యుమరేటర్ పత్రలను రాస్తు బిఎల్ ఓ లకు సహకారాన్ని అందిస్తున్నారు. ఇబ్రహింపట్నంలో 53శాతం ఎన్యుమరేటర్ ఫాం నింపె పక్రియ పుర్తి అయినట్లు తహసీల్దార్ తెలిపారు.నిర్ణిత గడువు జులై 24 లోగ సర్ ప్రకియ పుర్తి కావలని సుచించారు.ఈ కార్యక్రమంలో బిఎల్ ఓలు,అయా గ్రామల సర్పంచ్ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూలై 13 :**

సంవత్సరానికి రెండుసార్లు నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ద్వారా పిల్లల్లో రక్తహీనత,పోషకాహార లోపం, ఎదుగుదల సమస్యలు తగ్గి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పునాది అవుతుందని మండల వైద్యధికారి ఆంజిత్ రెడ్డి తెలిపారు.సోమవారం మెట్‌పల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జరిగిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపగా ఆయా గ్రామాల్లోని హై స్కూల్, ప్రవైట్ పాఠశాలలో గ్రామ సర్పంచ్లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణి చేశారు.ఈ మేరకు మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి వెంపేట్ గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి జాతీయ



నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం అమలును పరిశీలించారు. విద్యార్థులకు మాత్రలు సరైన విధానంలో అందిస్తున్న తీరును,రికార్డుల నిర్వహణను, ఉపాధ్యాయులు మరియు వైద్య సిబ్బంది సమన్వయాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించగా ఆరోగ్య,విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు,ఆశాకార్యకర్తలు,ఏఎన్ఎంలు మరియు ఇతర సిబ్బంది సమిష్టి కృషితో కార్యక్రమంన్ని విజయవంతం చేసున్నట్లు తెలిపారు.

# సర్ అవగాహనలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్

### -ఫారాలు నింపడంలో ఓటర్లకు సాయం

**చురకలు విలేకరి, జగిత్యాల,జూలై 13 :** ఎన్యూమరేషన్ ఫారాలు పూరించడం ఓటర్లకు ఇబ్బంది కరంగా మారింది.చాలాచోట్ల ఓటర్ల జాబితా సవరణపై ప్రజలకు అవగాహన ఉండక బి.ఎల్ఓలకు సమర్పించడం లేదు.ఈ పరిస్థితుల్లో జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయం లో సోమవారం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి.హన్మంత్ రెడ్డిలు వివిధ సంఘాల ప్రతి నిధులకు అవగాహన కల్పించారు.



క్యూఆర్ కోడ్ తో ముద్రితమైన ఈ ఫారం లో చిన్న తప్పు చేసినా ఓటు విషయం లో గందరగోళం నెల కొనే పరిస్థితి ఉందని ఆందోళన పడుతున్న నేపథ్యంలో నియోజకవర్గం, భాగం సంఖ్య, క్రమ సంఖ్య,బంధుత్వం తదితర వివరాలు ఎలా పొందు పర్చాల అనేది వివరించారు..2002 ఓటర్ల జాబితా లో ఉన్న ఓటర్లు,తాజా ఓటర్లు జాబితా లో ఉన్న ఓటర్లకు ఓకే రకమైన ఫారం ఇస్తున్నారు.ఇందులో వివరాలు వేర్వేరు గా నింపాల్సి ఉంటుంది.ఎక్కువ మంది అవగాహన లేక పత్రాలను నింపడం లేదు.చాలా మందికి ఎపిక్ నెంబర్ ఎలా తెలుసు కోవా లో తెలియడం లేదు. అలాంటి వారికి ఆ ఫారాలు ఎలా నింపాలో అవగాహన కల్పించారు. పలువురికి ఫారాలు నింపి ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వి. ప్రకాష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సత్యనారాయణ,ఎం. డి. యాకూబ్, వివిధ యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 13 :** ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ చేసారు.ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల నివారణకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం వైద్య సిబ్బంది సూచనల మేరకు తప్పనిసరిగా ఆల్బెండాజోల్ మాత్రలను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ సంఘనబట్లదినేష్ , జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్,నెరేళ్ల వైద్య అధికారి శివకుమారి,కౌన్సిలర్లు చిపిరిశెట్టి రాజేష్,సంగి ఆనంద్,పవన్,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,



ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్

### -19న న్యూఢిల్లీలో ప్రధానం

**చురకలు విలేకరి,కరీంనగర్, జూలై 13 :** రాష్ట్రంలో పాలు ఉత్పత్తి చేసే రైతుల సాధికారత కోసం చేసిన విశేష సేవలకు గుర్తింపుగా, కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావుకు యూఎస్ఏ మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.జూలై 19న న్యూఢిల్లీలోని లోధి రోడ్‌లో ఉన్న 'ఇండియా హ్యాబిటాట్ సెంటర్'లోని 'గుల్మోహార్'లో జరిగే కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు.వ్యవసాయ పట్టభద్రులైన రాజేశ్వరరావు పాడి పరిశ్రమ రంగంలోనూ, రైతుల సాధికారత దిశగానూ అవిశ్రాంత కృషి చేశారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను



అదనపు ఆదాయ వనరుగా చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించారు.రాజేశ్వరరావు నాయకత్వంలో కరీంనగర్ డెయిరీ అద్భుతమైన వృద్ధిని సాధించి, పాలు, పాల ఉత్పత్తుల సేకరణ, అమ్మకాల పరంగా తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింది. మార్కెట్ పరిధిని విస్తరించడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి దోహదపడేలా ఆయన అనేక కొత్త ఉత్పత్తుల తయారీకి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం లక్ష మందికి పైగా రైతులు కరీంనగర్ డెయిరీకి పాలను సరఫరా చేస్తున్నారు.ఈ ప్రాంతంలో పాల ఉత్పత్తిని పెంచేందుకు,రైతులు మరియు పాడి పశువుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను ప్రారంభించడంలో రావు కీలక పాత్ర పోషించారు. 1971లో 12,000 లీటర్ల సామర్థ్యంతో ప్రారంభమైన డెయిరీ, నేడు తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని మెగా డెయిరీ కేంద్రంతో కలిపి 3లక్షల లీటర్లకు పైగా సామర్థ్యానికి విస్తరించింది.2020లో 'ఉత్తమ మధ్యతరహా సంస్థగా 'ఇండియా డెయిరీ అవార్డు',2019లో డెయిరీ రంగంలో 'ఉత్తమ రిటైలర్'గా 'ది హన్స్ ఇండియా అవార్డు',2018లో దేశంలోనే 'ఉత్తమ నాణ్యమైన పాలు మరియు పాల ఉత్పత్తుల'కు గాను 'ఇండియన్ అగ్రికల్చర్ అవార్డు', 2017లో 'ఉత్తమ పారిశ్రామికవేత్త'గా కరీంనగర్ లయన్స్ క్లబ్ అవార్డు, 2014లో 'ఉత్తమ సామాజిక సేవ'కు గాను ఒంగోలులోని ఆచార్య ఎన్.జి.రంగాకిసాన్ సంస్థ అవార్డు,2016లో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి'ఉత్తమ రైతు' అవార్డు, 2010లో'ఉత్తమ సేవల' విభాగంలో 'డాక్టర్ సి.కృష్ణారావు అవార్డు'లను రాజేశ్వరరావు అందుకున్నారు.

# సర్వరాజ్ పల్లెలో సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ లక్ష్మీనారాయణ

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 13 :** కోరుట్ల మండలంలోని సర్వరాజ్ పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను కోరుట్ల సీఐ కే. లక్ష్మీనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామస్తులకు సర్పంచ్ రాజ్‌కుమార్‌కు,గ్రామ యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేరాల నియంత్రణ,ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ వాటి ఉపయోగం ప్రాధాన్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి,పోలీసుసిబ్బంది,గ్రామ పెద్దలు ,యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## డిసిసి కార్యదర్శిగా గండ్ర శ్రీకాంత్ రావు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 13 :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు గండ్ర శ్రీకాంత్ రావు ఎంపికయ్యారు. ఈయన మండలంలో గత 20ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోవివిధ హోదాల్లో పార్టీ అభివృద్ధి కోసం క్రమశిక్షణ గల కార్యకర్తగా కృషిచేస్తున్నారు క్రితం జిల్లా కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సేవలనుగుర్తించి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేశారు. తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి పదవిని కట్ట బెట్టిన రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,డిసిసి అధ్యకులు నందయ్య లకు శ్రీకాంత్ రావు కృతజ్ఞతలు తెలుపుతూ, తనకిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

## కోరుట్లలో ప్రజావాణి కార్యక్రమం..

## 15 ఫిర్యాదులు స్వీకరణ

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 13 :** సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం,కోరుట్లలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతిపత్రాలను డివిజన్ స్థాయి అధికారులతో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్. జీవాకర్ రెడ్డి స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ కేంద్రంతో పాటు పరిధిలోని పలు మండలాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వచ్చారని తెలిపారు. శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై అధికారులు సానుకూలంగా స్పందించి, సమగ్ర విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణిలో మొత్తం 15 ఫిర్యాదులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు 10, మున్సిపల్ శాఖకు 2, పంచాయతీరాజ్ శాఖకు 1, ఆప్కారి శాఖకు 2 వినతులు వచ్చినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఇందులో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరిస్తారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎం. సత్యనారాయణ, బి. లక్ష్మీకాంత్, (హౌసింగ్) మాధురి, ఎస్. శ్యామ్, ఎస్. సాయి, రాజశేఖర్తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు, పోక్సో కేసుల నిందితులకు కోరుట్ల పోలీసుల హెచ్చరిక



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 13 :** కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కోరుట్ల సీఐ కార్యాలయంలో రౌడీషీటర్లు గతంలో మైనర్లపై లైంగిక వేధింపుల కేసులు (పోక్సో)లో నిందితులుగా ఉన్న వ్యక్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కోరుట్ల ఎస్ఐ ఎం. చిరంజీవి, మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, కథలాపూర్ ఎస్ఐ రవికిరణ్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణం, గ్రామీణ ప్రాంతాలతో పాటు మేడిపల్లి, కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని రౌడీషీటర్లు పోక్సో కేసుల నిందితులను హాజరుపరిచి వారి సత్ప్రవర్తన మంచి నడవడికపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కోరుట్ల సర్కిల్ పరిధిలో గుండాయిజం రౌడీయిజం వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎలాంటి అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని భవిష్యత్తులో ఎవరైనా భూవివాదాలు డబ్బుల వివాదాలు ఇతర తగాదాలు సృష్టించడం మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడడం వ్యాపారులు లేదా రియల్టర్లను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**-హనుమకొండ కలెక్టరేట్‌ను ముట్టడించిన టీడబ్ల్యూజెఎఫ్**

**-ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్**

**టీడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి: కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ జూలై 13 :** జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌ను భారీఎత్తున ముట్టడించారు. ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టి.వి.రాజు గౌడ్,ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ నేతృత్వంలో జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన జర్నలిస్టులు కలెక్టరేట్ ఎదుట పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు దయాసాగర్, చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి కొర్రీలు లేకుండా అక్రెడిటేషన్ కార్డులు,ఇంటి స్థలాలు కేటాయించి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత వైద్యం అందేలా హెల్త్ కార్డులు జారీ చేయాలని, రద్దయిన రైల్వే కన్సెషన్ పాస్‌లను పునరుద్ధరించాలని, ప్రభుత్వమే ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఆందోళన అనంతరం టీడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర నాయకులు బొక్క దయాసాగర్, చంద్రశేఖర్,జిల్లా కోశాధికారి ఈసంపల్లి రమేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్,సహాయ కార్యదర్శి మంద రాజేష్,ఈర్ల తిలక్,రాజు,వలీ పాల్గొన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ అనిల్ రెడ్డి, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి హుస్సేన్, సంపత్, రాజేందర్, పరకాల నియోజకవర్గ అధ్యక్షులు చంద్రమౌళి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగేందర్, సెక్రెటరీ దాసరి విజయ్, కోశాధికారి దేవేందర్, అశోక్, సుమన్, మనోహర్ పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఆర్‌టీఐ దరఖాస్తుదారులను బెదిరిస్తున్న మున్సిపల్ అధికారులు

**-అక్రమ నిర్మాణాలపై కమిషనర్ లేఖ ఇచ్చినా స్పందించనీ టాస్క్ ఫోర్స్**

**దేవళ్ల అశోక్ కుమార్ ఆరోపణ**




**చురకలు ప్రతినిధి,మంథని, జూలై13 :** మంథని మున్సిపాలిటీలో సమాచార హక్కు చట్టం 2005 కింద దరఖాస్తు చేసినా అధికారులు సమాచారం ఇవ్వడం లేదని,పైగా బెదిరింపులకు పాల్పడుతున్నారని సామాజిక కార్యకర్త దేవళ్ల అశోక్ కుమార్ ఆరోపించారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,పట్టణ అభివృద్ధికి సంబంధించి టౌన్ ప్లానింగ్ అధికారిక ఆర్‌టీఐ దరఖాస్తు ఇవ్వగా రోజులు గడుస్తున్నా సమాచారం ఇవ్వలేదన్నారు. ఎందుకు ఇవ్వడం లేదని అడిగితే "మేము ఇవ్వము.నీ దిక్కు ఉన్న చోట చెప్పుకో"అని మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి తెగేసి చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది పట్టణంలోని ఓ ఖాళీస్థలానికి 50ఏళ్లుగా యాజమాన్య హక్కులు లేకపోయినా అప్పటి కమిషనర్ యాజమాన్య హక్కులు కల్పించారని తెలిపారు. ఆ ఖాళీ స్థలంలో అక్రమంగా ఇల్లు నిర్మించారని,దీనిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ స్వయంగా జిల్లా టాస్క్ ఫోర్స్ కు లేఖ రాసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మొదట ఖాళీ స్థలానికి హక్కులు కల్పించి,ఆ తర్వాత అక్కడ అక్రమ నిర్మాణం చేయడం, దానిపై అధికారులు స్పందించకపోవడం శోచనీయం. అక్రమని కమిషనర్ రాత పూర్వకంగా చెప్పినా పై అధికారులు పట్టించుకోవడం లేదు"అని అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారులు వెంటనే స్పందించి,ఆర్‌టీఐ కింద సమాచారం ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని,అక్రమ నిర్మాణాన్ని కూలగొట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# శివ నామస్మరణతో మారు మ్రోగిన బొప్పాపూర్ శివపరాశక్తి పీఠం

**-మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రంన పీఠంలో శివలింగానికి నమక చమకంతో మహన్యాస రుద్రాభిషేకం**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 13 :** మాసశివరాత్రి,శివుడి జన్మనక్షత్రం ఆరుద్ర నక్షత్రం, సోమవారం మూడు కలిసి వచ్చిన అరుదయిన రోజున ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని శివ పరాశక్తి పీఠంలో శివ లింగానికి విశేష అభిషేకం జరిగిందీ. పీఠము ను సందర్శించిన గొల్లపల్లి కి చెందిన బుగ్గ కృష్ణమూర్తి శర్మ నమక చమకాల వేద మంత్రోచ్ఛనలతో శివలింగానికి మహన్యాస రుద్రాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు,గంధం,పసుపు కుంకుమల మిశ్రమంతో కూడిన జలంతో నిర్వహించిన అభిషేకం తో భక్తులు మంత్ర ముగ్ధులు అయ్యారు. పలు జిల్లాలు,పలు మండలాలు, గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తుల శివ నామస్మరణతో శివ పరాశక్తి పీఠం ప్రాంగణం మారు మ్రోగింది. పీఠం పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా శివపరాశక్తి పీఠం పీఠాధిపతి మనోహర్ రాజు గురూజీ పీఠంలోనీ స్వామివారికి,అమ్మవారికి ,దేవతా మూర్తులకు నిర్వహించిన సప్త హారతితో భక్తులు తన్మయం చెందారు. భక్తి శ్రద్ధలతో భక్తులు శివలింగానికి అభిషేకాలు చేసుకొని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. పీఠానికి విచ్చేసి నమక చమక సహిత మహన్యాస రుద్రాభి శేఖం నిర్వహించిన బుగ్గ కృష్ణమూర్తి శర్మ మాధవి దంపతులను పీఠాధిపతి మనోహర్ రాజు గురూజీ సన్మానించారు.

## స్థానికులకే అంగన్వాడీ టీచర్ పోస్టులు కల్పించాలని వినతి



**చురకలు ప్రతినిధి,మంథని,జూలై 13 :** మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ కన్నాల, పందులపల్లి అంగన్వాడి కేంద్రంలోని ఖాళీగా ఉన్నటువంటి టీచర్ల పోస్టులు స్థానికులకే కల్పించాలని శ్రీ వెంకటేశ్వర యూత్ కన్నాల సభ్యులు సోమవారం మంథని ఆర్డీవో సురేష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. స్థానికులకే అవకాశం కల్పించి ఉద్యోగ నియామక విషయంలో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వరయూత్ అధ్యక్షులు కె.శేఖర్ గౌడ్,మాజీ అధ్యక్షులు ఏ.సంతోష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సర్ గడువును పొడిగించాలి

**-బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 13 :** ఈనెలలో ఓటర్లకు ఇచ్చిన సర్ గడువు ముగుస్తుందని,కాకపోతే అత్యధిక ఓటర్లు గ్రామీణ ప్రాంతాల్లో అధికశాతం ఓటర్లు నిరక్షరాస్యులు కాబట్టి సర్ ముగింపు తేదీని పొడిగించాలి అని బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లు వారి ఫామ్ వారు నింపడానికి ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందని, అట్లాగే 2002 ఓటర్ లిస్ట్ జన బహుళ్యంలో అందుబాటులో లేకపోవడం, మండలంలో ఎక్కువ మంది ప్రజలు వలసలు వెళ్తారని, ఉద్యోగస్తులపై విపరీతమైన ఒత్తిడి ఉండటం వలన పూర్తి చేయలేక పోతున్నారు. ఇంకా ఇతరాత్ర కారణాల వలన గడువులోపు ప్రజలు ఫామ్స్ ఇవ్వకపోతే ఓటు హక్కును కోల్పోవాల్సి వస్తుందని కావున ముగింపు తేదీనీ పొడిగించాలని బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ ప్రభుత్వాన్ని కోరారు. ఓటర్లు ఎక్కువ సంఖ్య లో అదే విధంగా బీఎల్ఓలు ఒక్కరే ఉండటం మూలంగా పూర్తి స్థాయిలో లక్ష్యం చేరుకోలేక పోతున్నారు. కావున ప్రజలకు బలమైన ఆయుధం ఓటే కావున దాన్ని నిర్వీర్యం చేయకుండా గడువు తేదిని పొడిగించి. హెల్ప్ సెంటర్ లను ప్రజలకు అందుబాటులో ఉంచి సర్ ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా ప్రభుత్వం సహకరించాలని ప్రశాంత్ కోరారు.

## నులి పురుగు నివారణకు మందులు పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 13 :** నులి పురుగు నివారణకు జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాల లో మందులను గుండారం సర్పంచ్ జంగిలి పోచారం చేతులమీదుగా వేయడం జరిగింది. పెరుగుదలలో ఉన్నవారు ఈ నులి వేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్, హెడ్మాస్టర్ రమణారెడ్డి, ఆశ వర్కర్లు దండే లావణ్య, మాచర్ల శారద, తదితరులు పాల్గొన్నారు.

# చీటి రత్నమాలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన కేటీఆర్

**-మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు రామారావులను పరామర్శించిన కేటీఆర్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 13 :** ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామానికి కి చెందిన ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు చీటీ రామారావుల మాతృమూర్తి చీటీ రత్నమాలమ్మ ద్వాదశ దినకర్మ సోమవారం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీ రామారావు పాల్గొని మొదట ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు జ్యోతిని వెలిగించారు.అనంతరం మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు చీటీ రామారావులను అలింగణం చేసుకొని పరామర్శించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులనుతో కాసేపు ముచ్చటించారు.అనంతరం ద్వాదశదినకర్మ సందర్భంగా ఏర్పాటుచేసిన బోజన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ జెడ్పిచైర్మన్ తూల ఉమా మాజీ జెడ్పిటిసి సభ్యులు జనగామ శరత్‌రావు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీటి ఉమేష్‌రావు,సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మ బాలచందర్ రెడ్డి,బండారి బాల్రెడ్డి కాసు శ్రీనివాస్ రాజు,చామంతుల అనిల్‌కుమార్ చెట్కూరి తిరుపతిగౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుడిది రాజేందర్ మాజీ మండల్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సర్పంచుల పోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్,వంగ గిరిధర్‌రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు అందె సుభాష్ బాపురెడ్డి శరవిందు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల నాయకులు కార్యకర్తలు బంధు మిత్రులు తదితరులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 29 ఫిర్యాదులు స్వీకరణ**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 13 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 29 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 13 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాల న్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 87 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం నీటిని ఆదా చేయడం మరియు ప్రతి నీటి చుక్కను సేకరించుటకు సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్‌లు,జిల్లా అధికారులు జల ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ హెచ్చరిక



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 13 :** సింగరేణి ఆర్జీవన్ 1. బంగ్లాస్ ఏరియా పార్కులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల ప్రాణాలతో అధికారులు చెలగాటం ఆడుతున్నారని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు మద్దెల శ్రీనివాస్ తీవ్రంగా మండిపడ్డారు. కార్మికులకు కేటాయించిన పర్మనెంట్ పని స్థలాలలో కాకుండా, అటవీశాఖ సింగరేణి (ఫారెస్ట్ డిపార్ట్మెంట్) అధికారులు తమకు తోచిన పనులు చెబుతూ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఫారెస్ట్ అధికారులకు కనీస అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రమాదకరమైన బొందలగడ్డ (శ్మశాన వాటిక) ప్రాంతంలో నాటిన చెట్ల చుట్టూ ఉన్న గడ్డి, కలుపు మొక్కలను తీయాలని కార్మికులను బలవంతం చేయడం అత్యంత బాధాకరమన్నారు. అక్కడ ఎలాంటి రక్షణ చర్యలు, కాళ్లకు బూట్లు, చేతికి గ్లౌజెస్, లేకుండా పనులు చేయించడం కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టడమేనని దుయ్యబట్టారు."మేము చెప్పిన పనులు చేయకపోతే రేపటి నుండి విధులకు రావద్దు" అంటూ అధికారులు కార్మికులను బెదిరించడం, వారిపై మానసిక ఒత్తిడి తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని మద్దెల శ్రీనివాస్ పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులను బానిసల్లా చూడటం తగదన్నారు.సింగరేణి యాజమాన్యం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి RG 1 బంగ్లాస్ ఏరియా పార్క్ కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ తో పాటు రక్షణ పరికరాలుకల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం వారికి కేటాయించిన పర్మనెంట్ స్థలాల్లోనే పనులు కల్పించాలని, ఫారెస్ట్ అధికారుల వేధింపులను అరికట్టాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని మద్దెల శ్రీనివాస్ హెచ్చరించారు.

# పోలీస్ కమిషనర్ రేట్‌కు పేరు తేవడం హర్షణీయం

**-సిపి .అంబర్ కిషోర్ ఝ**





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 13 :** రామగుండం కమిషనరేట్ కు పేరు తేవడం హర్షణీయమని కమిషనర్ అంబర్ కిషోర్ ఝ అన్నారు. కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో పనిచేసే కూరపాటి శ్రీలత ఇటీవల మల్కాజగిరి పరిధిలో జరిగిన తెలంగాణ పోలీస్ మీట్ స్పోర్ట్స్ లో కూరపాటి శ్రీలత మూడు పతకాలను సాధించారు. దీంతో ఆమెను రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి కిషోర్ అంబర్ ఝ, అడ్మిన్ సిపి కే శ్రీనివాస్, ఏఆర్ ఏసీపి ప్రతాప్, గోదావరిఖని ఏసీపి మడత రమేష్ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో హర్యానా రాష్ట్రంలో జరిగిన నేషనల్ పోటీల్లో పతకాలు సాధించడం జరిగిందని. మళ్లీ ఇటువంటి పతకాలను సాధించి కాలేశ్వరం జోన్కు పేరు తేవడం హర్షనీయమని అన్నారు.శ్రీలత రామగుండం కమిషనర్ రేట్‌లో ఉండడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను సాధించాలి అని సిపి అన్నారు.

# ఎంపీ అరవింద్ వ్యాఖ్యలు అవగాహన రాహిత్యానికి నిదర్శనం

**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 13 :** కేంద్రీయ విద్యాలయం భూమిపూజ కార్యక్రమం అనంతరం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేసిన వ్యాఖ్యలపై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు.సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అంశాలపై వాస్తవాలను పక్కనపెట్టి ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదని విమర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రులు,పార్లమెంట్ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ జగిత్యాల అభివృద్ధికి నిధులు తీసుకొస్తున్నానని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలలో జగిత్యాల అభివృద్ధిపై ప్రత్యేకశ్రద్ధ చూపుతున్నానని పేర్కొన్నారు .కేంద్రీయ విద్యాలయం భూమిపూజకు ఎంపీ రారని, ప్రారంభోత్సవానికి మాత్రమే వస్తారని చెప్పడం అవగాహన లేని వ్యాఖ్య అని అన్నారు. ప్రజలు తిరస్కరించారని చెబుతూనే మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీజేపీలోకి ఆహ్వానించడం రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. పార్టీ కోసం కష్టపడిన బీజేపీ నాయకులు,కార్యకర్తలను విస్మరించడం బాధాకరమన్నారు. జగిత్యాలలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణిని అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. జగిత్యాల ప్రజలే తనకు అండగా నిలిచారని,మొదట తక్కువ మెజారిటీతో, ఆ తర్వాత వరుసగా మంచి మెజారిటీల తో గెలిపించారని గుర్తు చేశారు. ఏడు సంవత్సరాల తర్వాత ఎంపీగా కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకురావడం తప్ప పెద్దగా చెప్పుకోదగ్గ అభివృద్ధి లేదని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గురుకుల పాఠశాలలు, మహిళా డిగ్రీ కళాశాల, అటానమస్ కళాశాల, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, పోలాస కళాశాల నూతన భవనం వంటి అనేక విద్యాసంస్థలు జగిత్యాలకు వచ్చాయని తెలిపారు. భారతదేశంలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమైందన్నారు. చలిగల్ గ్రామంలో రైతుల నుంచి భూమి సేకరించి కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. సహజ వ్యవసాయ అభివృద్ధి, రైతులకు యూరియా పంపిణీ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసు కొచ్చిన విధానాలపై కూడా ఎంపీకి సరైన అవగాహన లేదని విమర్శించారు. "పనులు తక్కువ.. మాటలు ఎక్కువ. ఇకపై ఇష్టారీతిన మాట్లాడితే సహించేది లేదు" అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, బండ శంకర్, కో-ఆప్షన్ సభ్యులు,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 13 :** మల్కాజిగిరి కమిషనరేట్ వేదికగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5వ పోలీస్ స్పోర్ట్స్ మీట్--2026లో జగిత్యాల జిల్లా పోలీసు శాఖకు చెందిన కానిస్టేబుల్ గద్దం ప్రసాద్ గోల్డ్ మెడల్ సాధించారు. కరాటే పోటీల అండర్-75 కేజీల విభాగంలో ఆయన ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయిలో జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, కానిస్టేబుల్ గద్దం ప్రసాద్‌ను ప్రత్యేకం గా అభినందించారు.రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జగిత్యాల జిల్లా పోలీసు శాఖకు గౌరవం తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ ఇతర పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లోనూ విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు పాల్గొని కానిస్టేబుల్ ప్రసాద్‌ను అభినందించారు.

### హుజురాబాద్‌లో..సుందరీకరణ పనుల్లో

# వేగం పెంచిన మునిసిపల్ కమిషనర్

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 13 :** హుజురాబాద్ మునిసి పాలిటీ పరిధిలో సుందరీకరణ పనులలో మున్సిపల్ కమిషనర్ బి కిషన్ వేగాన్ని పెంచారు.ఎక్కడెక్కడ సుందరీకరణ పనులు చేయాలో కార్యవర్గంతో చర్చించారు.ఇప్పటికే వరంగల్ కరీంనగర్ ప్రధాన రహదారి పై,హుజురాబాద్ జమ్మికుంట రహదారి పై ఉన్న డివైడర్లకు రంగులను వేసి సుందరంగా తీర్చిదిద్దారు.బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఎప్పుడూ గ్రీనరీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షపాతం తక్కువగా ఉన్నందున.. అవసరమైతే ట్యాంకర్లతో డివైడర్ ల పై ఉన్న మొక్కలతోపాటు ఆయా వీధుల్లో ఉన్న మొక్కలకు నీళ్ల పట్టాలని సూచించారు.పట్టణంలో మరికొన్ని ప్రధాన కూడళ్లను గుర్తించి సుందరీకరణ పనులు చేస్తామని, హుజురాబాద్ కు కొత్త అందాలు తీసుకువస్తామని కమిషనర్ కిషన్ తెలిపారు. ప్రజలు కూడా సుందరీకరణ పనుల్లో భాగస్వాములు కావాలని మొక్కలను కాపాడాలని కోరారు. ఈ వర్షాకాలంలో పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమం నిర్వహిస్తామని, ఎక్కడ ఖాళీ స్థలం ఉన్నా.. మొక్కలు నాటాలని కోరారు. మున్సిపల్ కార్యవర్గం కౌన్సిల్ ఇందులో చురుకైన పాత్ర పోషించాలని ఆయన కోరారు. గ్రీనరీ కోసం పనిచేసే సామాజిక కార్యకర్తలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తామని తెలిపారు. సుందరీకరణ పనులపై ప్రత్యేక చూపుతున్న కమిషనర్ బి కిషన్ ను పలువురు అభినందిస్తున్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు



**-లాజికల్ రీజనింగ్ ఒలంపియాడ్ లో బంగారు పతకం**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జులై 13 :** విద్యార్థులకు తరగతి గదిలో నేర్చుకునేటువంటి విషయాలపట్ల విస్తృతమైన అవగాహన ఉండాలని తద్వారా వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొని ఘన విజయాలను సొంతం చేసుకోగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు జాతీయ స్థాయిలో నిర్వహించినటువంటి ఒలంపియాడ్ పరీక్షల్లో బంగారు పతకం సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. విద్యార్థులకు వివిధ విషయాల పట్ల విశ్లేషణ కల్పించాలని మరియు వాటి యొక్క విశిష్టతను తెలియపరచినట్లయితే వారు చాలా శ్రద్ధతో ఏకాగ్రతతో విషయాలను సాధన చేస్తారని మరియు గుర్తుపెట్టుకుంటారని వారు చెప్పారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే విషయాలపట్ల చక్కటి అవగాహన కల్పిస్తూ పోటీ పరీక్షలలో పాల్గొనేలా ప్రోత్సాహం అందించడమే కాకుండా స్ఫూర్తిదాయకమైన విజయాలను సాధించాలని సూచించారువార్షిక ప్రణాళికలో భాగంగా ఎన్.సహ్రష్, 9వ తరగతి, జాతీయ లాజికల్ రీజనింగ్ ఒలంపియాడ్ లో బంగారు పతకం తో పాటు 1000/- నగదు బహుమతిని గెలుచుకున్నాడని మరియు జి. సహాంష్,8వ తరగతి ప్రశంసా పత్రం గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి ఉత్తమమైన స్థానాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# మాస శివరాత్రి వేడుకలు

**-శివలయాలలో భక్తుల పూజలు అభిషేకాలు**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో అతిపురతన హరహర మహదేవుని అలయం లో సోమవారం మస శివరాత్రి పర్వదిన వేడుకలు ఘణంగా జరిగాయి. ఈసందర్భంగా అలయ అర్చకులు పాలిక మణిదీపకచార్య అధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం అష్టోత్తర అర్చన పుజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతూసోమ అరుద్ర శివ యోగం: శివునికి ప్రీతిపాత్రమైన సోమవారం, శివుడు ఆధిపత్యం వహించే ఆరుద్ర నక్షత్రం మరియు మాస శివరాత్రి అన్నీ కలిసి రావడం వల్ల ఈ రోజంతటా మహా శివయోగం నెలకొని ఉంటుందనిఅత్యంత అరుదైన అవకాశం: ఈ మహా యోగం మళ్ళీ మళ్ళీ రాదు. చాలా సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తుంది. కాబట్టి ఈ సువర్ణ అవకాశం అన్నారు.అలయం లో పుజలు చేసుకున్న వారికి నవగ్రహ దోషాల నుండి ముక్తి లభిస్తుంది. చాలా సంవత్సరాల తర్వాత వచ్చిన మహ శివరాత్రి అని అర్చకులు సుచించారు. ఈకార్యక్రమంలో భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

